# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్

- రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- సీఎం కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చినారు
- మాయమాటలు చెప్పి రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోసుకుంటోంది
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కొత్తగూడెం మున్సిపల్ 2వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం

## మీ కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటా..



**శామ్, సెప్టెంబర్11(కెరటం ప్రతినిధి)**

తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డ రెండో వార్డులో గడపగడపకి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని గొప్పలు చెప్పిన కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చినాడని, టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే డబల్ బెడ్ రూములు ఇస్తామని, పెన్షన్లు ఇస్తామని, యువతకు ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారం వచ్చాక రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోసుకుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం ప్రజల సొమ్మును దోసుకుంటుందని రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కి తగిన గుణపాఠం చెప్పాలని, కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని తెలియజేశారు. ఇబ్బందులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదని ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని నేను కూడా మీ అందరికీ అండగా ఉంటానని మీ కుటుంబ సభ్యుడిగా మీలో ఒకడిగా మీ కష్టాల్లో నేను తోడుగా ఉంటానని మాట ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు కాంగ్రెస్ నాయకుడు తాండ్ర నాగబాబు మున్సిపాలిటీ పరిధిలో రెండవ వార్డులో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రెండో వార్డులో స్థానిక ప్రజలు 100 కుటుంబాలు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, లింగం పిచ్చిరెడ్డి, తాండ్ర నాగబాబు, గుడ్ల ఉమా, రావూరి వీరభద్రం, మారెడ్ల నరసింహారెడ్డి, బాల ప్రసాద్, పాసి, గుడివాడ రామ లక్ష్మణ్, గౌస్, అయూబ్, సుందర్లాల్, కోరి నిరంజన్ రెడ్డి, దుర్గరాశి సతీష్, మున్నా, విజయ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా పల్లపు వెంకటేశ్వర్లు

# జన్మదిన వేడుకలు

**శామ్, సెప్టెంబర్11(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు కొత్తగూడెం నియోజకవర్గం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముందుగా వెంకటేశ్వర్లు కేక్ కట్ చేయగా అనంతరం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సిరి సంపదలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, చుంచుపల్లి మండలం మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, లక్ష్మిదేవిపల్లి మండలం గడ్డిగుట్ట ఎస్టీ సెల్ నాయకులు లౌద్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చేయకుండా

# తిప్పలు పెడుతున్న ఏఈ

- పని పూర్తి చేసి ఏడాది అవుతున్నా పట్టించుకోని అధికారి
- అనేక కొర్రీలు పెడుతూ ఇబ్బందులు
- నా బిల్లులు ఇప్పించి నాకు న్యాయం చేయండి
- కాంట్రాక్టర్ సకినాల వెంకటేశ్వరరావు కలెక్టర్‌కు ఫిర్యాదు

**శామ్, సెప్టెంబర్11(కెరటం ప్రతినిధి)**

పని పూర్తి చేసి ఏడాది అవుతున్నా బిల్లులు చేయకుండా అనేక కొర్రీలు పెడుతూ ఇబ్బందులు పెడుతున్నారని, ఏఈ, ఈఈలపై తగు విచారణ చేసి బిల్లులు చేయకుండా తిప్పలు పెడుతున్న ఏఈపై తగిన చర్యలు తీసుకోవాలని, నా బిల్లులు ఇప్పించి నాకు న్యాయం చేయాలని కాంట్రాక్టర్ సకినాల వెంకటేశ్వరరావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మిదేవిపల్లి మండలము, మైలారం గ్రామ పంచాయతీ నందు టిఎస్ఈడబ్ల్యూఐడిసి ద్వారా జెడ్పీహెచ్ఎస్ మైలారం అడిషనల్ క్లాస్ రూమ్స్ టెండర్ ద్వారా పనిని దక్కించుకొని 2019లో పనిని మొదలుపెట్టానని, అట్టి పనిని మైలారం పాత స్కూల్ పై ఫ్లోర్ నందు పనిని ఏఈ రాజ్ గోపాల్ మొదలు పెట్టించించారని తెలిపారు. అట్టి పనిని పై ఫ్లోర్‌లో కర్రల నిచ్చెన ద్వారా కాలమ్స్ పోసి ప్లాట్ వేసి, గోడలు కట్టి 70శాతం పని పూర్తీ అయిన తర్వాత ఏఈ రాజ్ గోపాల్ మెట్లు కట్టాలి అని చెప్పారని, కానీ ముందు మెట్లకి అమౌంట్ సరిపోవు, పని పూర్తీ అయిన తర్వాత ఇనుప మెట్లు పెడదామని తెలియజేసినా వినిపించుకోకండా మేస్త్రీలు డబ్బులు ఎక్కువ అడిగినారు, ఇప్పుడు డబుల్ పని అవుతున్నది సెంట్రింగ్ పెట్టాలని, భీములు పొయ్యాలని పని ఆపినారని తెలిపారు. 2020 ఫిబ్రవరి నందు తమ తల్లి మరణించడం జరిగిందని, ఆ తర్వాత కరోనా వలన పని వారు రాక, చాలా కాలం గడిచిందని, ఆ తర్వాత మేస్త్రీల ఇబ్బందితో మరలా డబ్బులు ఎక్కువ ఇచ్చి 2022 సెప్టెంబరులో పని పూర్తీ చేయడం జరిగిందన్నారు. పని పూర్తీ చేసి స్కూల్ హెడ్ మాస్టర్‌కి అప్పగించి వారి ద్వారా హ్యాండోవర్ లెటర్ ఏఈ రాజ్ గోపాల్‌కి అప్పగించానని, నేటి వరకు సంవత్సరము అయిన అతను తన బిల్లు చెయ్యలేదని. సంవత్సర కాలంగా అనేక కారణాలు చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఏఈ రాజ్ గోపాల్ అతనికి ప్రభుత్వం ఇస్తున్న జీతము సరిపోవడము లేదని, ప్రైవేటు బిల్డర్ల వద్ద పనిచేస్తూ ఇంటి ప్లాన్స్ ఇస్తూ, బయట వర్క్ చేస్తున్నాడని, తన లాంటి కాంట్రాకర్లు చాల మంది ఏఈ రాజ్ గోపాల్ వలన ఇబ్బంది పడుతున్నారు. కావున ఏఈ, ఈఈ లను విచారించి, నా బిల్లులు ఇప్పించి, ఇతని మీద తగు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ సకినాల వెంకటేశ్వరరావు కోరారు.

